క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్‌కు వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ గంగాధర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్, ఉపాధ్యక్షులు ఎండీ సలీం, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, ఎండీ సాజిద్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మోటకొండూర్: పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఆరేగూడెం గ్రామంలోని పాల కేంద్రం వద్ద పాడి రైతులతో కలిసి కలెక్టరేట్ ఎదుట చేపట్టబోయే ధర్నా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ నెల 11న కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాకు పాడి రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పుల్లె నర్సింహులు, గాజుల మల్లేష్, పుల్లె మల్లయ్య, కొల్లూరి నాగరాజు, మారబోయిన లక్ష్మయ్య, కొల్లూరి శ్రీహరి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరురూరల్ : కరెన్సీపై బీఆర్ అంబేద్కర్ ఫొటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న అంబేద్కర్ ఫొటో సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జెర్రిపోతుల పరుశరాములు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవ్, గడ్డం రాజు, దళిత సంఘాల నాయకులు సంగి స్వామి, రత్నాకర్, నర్సింహులు, కృష్ణ, రవి పాల్గొన్నారు.

23నుంచి పాదయాత్ర

రామన్నపేట : మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23నుంచి 28వరకు సీపీఎం ఆధ్వర్యంలో గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా నాయకుడు మేక అశోక్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో పాదయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, అంజయ్య, బోయిని ఆనంద్, కందుల హన్మంత్, గన్నెబోయిన విజయభాస్కర్, సోములు, బొడిగె రజిత పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు

భువనగిరి : జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం భువనగిరిలోని పలు స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్కానింగ్ పరికరాలు, రికార్డులను పరిశీలించారు. నిబంధనలు పాటించని మహేంద్ర ఆస్పత్రి, మానస ఆస్పత్రి, వెంకటేశ్వర హాస్పటల్, పారిజాత మల్టీస్పెషాలిటీ, అశ్విని హాస్పటల్, ఇందిర హాస్పటల్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. 15 రోజుల్లో లోపాలను సరిచేసుకోకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులు హెచ్చరించారు. తనిఖీల్లో డాక్టర్లు యశోధ, మాలతీ, లావణ్య, డెమో అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత కోసమే జాబ్ మేళా

భువనగిరి : నిరుద్యోగ యువత కోసమే జాబ్ మేళా నిర్వహించినట్లు ఉదిత ఇండస్ట్రియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పాశం అలివేలు జనార్దన్ అన్నారు. పట్టణంలో ఉదిత స్వచ్ఛంద సంస్థ, ఉదిత కంప్యూటర్ అండ్ టైలరింగ్ డ్రైవింగ్ ఇనిస్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జాబ్‌మేళా నిర్వహించారు. జాబ్ మేళాలో 60మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూకు హాజరు కాగా 22 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్స్ ఆఫీసర్ శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

భువనగిరిటౌన్ : సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని పట్టణ ఇన్‌స్పెక్టర్ కె.సురేష్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ అరుణ్‌కుమార్, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలి

అడ్డగూడూరు : రాష్ట్ర బడ్జెట్‌లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ కమిషన్ ఏర్పాటు చేసి రూ. వెయ్యి కోట్ల గ్రాంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఎండీ నహీమ్, మెగుళ్ల శేఖర్ రెడ్డి, శ్రీనివాస్, విజయ్, నగేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెంతనే నీళ్లు.. ఎండుతున్న పొలాలు

- నిండుగా పారుతున్న పిలాయిపల్లి కాలువ
- దగ్గరి పొలాలకే అందుతున్న నీరు
- చెరువులు, కుంటలు నింపాలంటున్న రైతులు


ఎండిన వరి చేలో జీవాలను మేపుతున్న రైతు


పారుతున్న పిలాయిపల్లి కాల్వ

చౌటుప్పల్ రూరల్ : చౌటుప్పల్ మండల పరిధిలో సాగునీటి కష్టాలు తీవ్రమయ్యాయి. పక్కనే మూసీ ఆధారిత పిలాయిపల్లి కాలువ నిండుగా పారుతున్నా పొలాలు పూర్తిస్థాయిలో తడవడం లేదు. దగ్గరి పొలాలకు తప్పా.. దూరం పంటలకు చుక్క నీరు అందడం లేదు. దీంతో పొట్ట దశలో ఉన్న పొలాలు ఎండిపోతున్నాయి. చేసేదేం లేక పశువులకు మేతగా వదిలేస్తున్నారు.

చెరువులు,కుంటలు నింపితేనే..

పిలాయిపల్లి కాలువ నుంచి మందోళ్లగూడెం పరిధిలోని చెరువులు, కుంటలు నింపితే గొలుసుకట్టు ద్వారా కుంట్లగూడెం, నేలపట్ల గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండుతాయి. ఎస్.లింగోటం పరిధిలోని చెరువులు, కుంటలు నిండితే జైకేసారం పరిధిలోని చెరువులు, కుంటలకు నీళ్లు వెళ్తాయి. పిలాయిపల్లి కాల్వ నుంచి పిల్లకాల్వ తీసి పంతంగి చెరువు నింపితే అలుగు పోసి ఆ నీళ్లు గుండ్రాంపల్లి చెరువులోకి చేరుతాయి. పంతంగి చెరువు నుంచి కాల్వ తీస్తే ఆరెగూడెం, కాట్రేవు గ్రామాల చెరువులు, కుంటలు నిండుతాయి. దీంతో భూగర్భ జలాలు పెరగడంతో పాటు పొలాలకు సాగునీరు అందుతుంది.

పిల్ల కాల్వలు నిర్మించాలని డిమాండ్..

చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని ఈ ప్రాంత రైతులు, ప్రజలు గుర్తు చేస్తున్నారు. పిలాయిపల్లి కాల్వ నుంచి గ్రామాలకు పిల్ల కాల్వలు నిర్మాణం చేయిస్తే సాగునీటికి కొదవ ఉండదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేలాది ఎకరాలు సాగులోకి రావడంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయని, హామీ నెరవేర్చాలని కోరుతున్నారు.

పిలాయిపల్లి కాలువ ఇలా..

చౌటుప్పల్ మండల పరిధిలో చిన్నకొండూర్, మసీదుగూడెం, లింగారెడ్డిగూడెం, మందోళ్లగూడెం, ఎస్.లింగోటం, పంతంగి, సైదాబాద్ గ్రామాల పరిధిలోని వ్యవసాయ భూములకు నీరందిస్తూ నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి చెరువులోకి పిలాయిపల్లి కాలువ చేరుతుంది. ఈ కాలువను భూదాన్‌పోచంపల్లి మండలం పిలాయిపల్లి వద్ద మూసీ నీటి ఆధారితంగా నిర్మించారు.

పిల్లకాల్వలు తీసి చెరువులు నింపాలి



“మా గ్రామం పక్క నుంచే పిలాయిపల్లి కాల్వ పారుతుంది.కానీ, మా గ్రామ పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. గ్రామపంచాయతీ పరిధిలో చెరువులు, కుంటలు ఉన్న కూడా నీళ్లు లేవు. పిలాయిపల్లి కాల్వ ద్వారా పిల్లకాల్వలు తీసి చెరువులు, కుంటలు నింపాలి.

– సప్పిడి లక్ష్మారెడ్డి,'రైతు, సింగరాయచెరువు

ఎమ్మెల్యే చొరవ చూపాలి



“మా గ్రామంలో విలువైన పంటలు పండే భూములు ఉన్న కూడా సాగునీరు లేక ఇబ్బంది పడుతున్నాం. మా గ్రామంలో రెండు చెరువులు, నాలుగు కుంటలు ఉన్నాయి. వాటిలోకి వర్షం పడితేనే నీళ్లు వస్తాయి. పిలాయిపల్లి కాల్వ నీళ్లు పంతంగి నుండి మాగ్రామానికి వచ్చే అవకాశం ఉంది. పిల్లకాల్వలు తీస్తే సాగునీరు అందుతుంది.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పిల్లకాల్వలు నిర్మాణం చేస్తే రైతులకు సాగునీరు పుష్కలంగా ఉంటుంది.

– కొంతం వెంకట్‌రెడ్డి, రైతు, ఆరెగూడెం

వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవం


రథోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం రథోత్సవంతో ముగిశాయి. పూలతో అలంకరించిన రథంలో స్వామి వారిని ప్రతిష్ఠించి డప్పువాయిద్యాలతో పురవీధుల గుండా ఊరేగించారు. సాయంత్రం చక్ర ఉత్సవసేవలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కొమిరె భాస్కర్, వైస్‌చైర్మన్ ప్రభాకర్, దిండు బాలరాజు, చిన్నబిక్షపతి, దిండు శశాంక్‌పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పూజలు..

శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవం, శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్, నాయకులు తడక వెంకటేశం, సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, భారత లవకుమార్, సామ మోహన్‌రెడ్డి, కాసుల అంజయ్య, పక్కీరు మల్లారెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, తోట శ్రీనివాస్, బందెల ఆనంద్ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రం


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు మాటూరి బాలరాజు, మామిడాల భిక్షపతి మంగ నరసింహులు కామెడీ ఉప్పలయ్య కళ్లెం అడవయ్య అన్నారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రైతాంగం ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ వ్యవసాయ మార్కెటింగ్ విధానాల ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమగ్రమైన మార్కెటింగ్ విధానాన్ని రైతు సంఘాలు, నిపుణులు, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి తీసుకురావాలన్నారు. కొల్లూరి రాజయ్య అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల కొమ రయ్య,జక్కు దయాకర్ రెడ్డి, ఆంజనేయులు, బబ్బూరి పోశెట్టి, చంద్రారెడ్డి, కుమార్, అశోక్, సోమన ఐలయ్య, రాజయ్య, సోమయ్య, అంజిబాబు, లక్ష్మయ్య, జిట్ట అంజిరెడ్డి, పుట్ట రమేష్, మచ్చ భాస్కర్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీదే హవా


మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

భువనగిరి : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీదే హవా ఉంటుందని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఊట్కూరి అశోక్‌గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాయిబాబా ఆలయం నుంచి పార్టీకార్యాలయం వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరుతో పాటు భువనగిరి సీట్లను కైవసం చేసుకోవడం ఖాయం మన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, వేముల అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, ధనుంజయ్య, మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, చందుపట్ల వెంకటేశ్వరరావు, ఎలే చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ మాయ దశరథ, శ్రీశైలం, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించడం లేదని నిరసన


ఈఓ క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి, నాయకులు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట ఆలయ ఈఓ భాస్కర్ రావు ప్రొటోకాల్ పాటించడం లేదని.. లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీస్వామి అమ్మవార్ల కల్యాణోత్సవంలో బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీ కోటిరెడ్డిని అవమాన పరిచే విధంగా వ్యవహరించారని ఆరోపిస్తూ డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఈఓ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. అదే సమయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శ్రీస్వామి దర్శనానికి వస్తున్న నేపథ్యంలో పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అర్హతలేని కాంగ్రెస్ నాయకులను కల్యాణ వేదికపైకి పంపించారని.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కోటిరెడ్డిని, దాతలను అవమాన పరిచారన్నారు. ఈఓ కాంగ్రెస్ పార్టీకి ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని..అధికారంలోకి రాగానే ఈఓ అవినీతి, అక్రమాలను బయటపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, నాయకులు మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్, ఆవుల సాయి, బూడిద సురేందర్, వంటెరు సురేష్‌రెడ్డి, గడ్డం చంద్రం, గునగంటి బాబురావుగౌడ్, తోటకూరి బీరయ్య, కవిడే మహేందర్, బీమగాని నర్సింహగౌడ్, బొట్టు రాజు, దావూద్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వాటర్ ప్లాంట్ ప్రారంభం

మోటకొండూర్: మండలంలోని కాటేపల్లి గ్రామంలో జెట్ట మహేశ్వర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వాటర్‌ప్లాంట్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మల్లేష్, మంత్రి రాజు, కానుగంటి కొమురయ్య, ఏనుగు నాగిరెడ్డి, గడ్డం నర్సింహా రెడ్డి, రాంరెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రాజాపేట : మండంలోని చల్లూరు గ్రామ వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ సోమవారం తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

వాహనాల తనిఖీ

రాజాపేట : మండల కేంద్రంలో ఎస్ఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో ఏఎస్ఐ ప్రకాష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మోత్కూరు : మండలంలోనిఇ ముశిపట్ల గ్రామానికి చెందిన బుషిపాక నవీన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును సోమవారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తండా సత్తయ్య, సూదగాని పాండు, ఎరసానిపల్లి సందీప్, కొణతం నరేందర్‌రెడ్డి, బొల్లేపల్లి శ్రవణ్, ఆలకుంట్ల నర్సింహ, ఆలకుంట్ల శ్రీను పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం యాక్టివిస్ట్ ఫోరం మండల అధ్యక్షుడిగా మల్లేశ్

గుండాల: సమాచార హక్కు చట్టం యాక్టివిస్ట్ ఫోరం మండల అధ్యక్షుడిగా తుర్కలశాపురం గ్రామానికి చెందిన పురుగుల మల్లేశంను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు భూపతి నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కొండం నాగరాజులు సోమవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన పల్లెర్ల వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం ముస్లీంలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యాన్ని బలపరిచేందుకు ఇఫ్తార్ విందులు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ.సమీరోద్దిన్, నాయకులు జిట్ట నరేష్, ఎం.డి.మున్నీర్, ఎం.డి.ఖలీల్, షాకీరోద్దీన్, అమీర్, జానిపాషా, అలీమోద్దిన్, జహంగీర్‌పాషా, సలీమ్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై లైంగిక దాడి

భూదాన్‌పోచంపల్లి : మండంలోని జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన 85ఏళ్ల ఓ వృద్ధురాలిపై లైగింక దాడి జరిగిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .. గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలికి ముగ్గురు కుమారులు. వారంతా గ్రామంలోనే దూరంగా వేర్వేరుగా కాపురం ఉంటున్నారు. తల్లికి ఓ రూమ్ కట్టించి అందులో ఉంచి నెలవారీగా కుమారులు భోజనం పెడుతూ బాగోగులు చూసుకుంటున్నారు. ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై గుర్తు తెలియని వ్యక్తులు లైంగిక దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. సోమవారం ఉదయం కోడలు భోజనం తీసుకుని ఇంటికి రాగా జరిగిన విషయం చెప్పడంతో ఆమె పోలీసులకు సమాచారం ఇచ్చారు. చౌటుప్పల్ ఏసీపీ మధుసూధన్‌రెడ్డి, సీఐ రాములు, ఎస్ఐ భాస్కర్ రెడ్డి, ఏఎస్ఐ సైదిరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలి నుంచి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం తీవ్రంగా గాయపడిన వృద్ధురాలిని చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఒకరిని అనుమానితులుగా భావించి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

కొండపైకి మెట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని రాముని బండ పైకి రూ.లక్షలతో నిర్మిస్తున్న మెట్ల నిర్మాణ పనులకు సోమవారం దాత పల్లెర్ల కళ్యాణి వెంకన్న శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా సొసైటీ అధ్యక్షులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, ఆలయ అర్చకులు పారునంది సూరిబాబు శర్మ, గ్రామస్తులు మధు, భాష, యాకయ్య, చంద్రమౌళి, రవి, నరేష్, రాము, రమేష్, వెంకటేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి


యాదగిరిగుట్ట : సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం సావిత్రీబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్ , బీసీ నాయకులు పుట్ట రమేష్, ఉప్పుల కొమరయ్య, నీలం నరసింహ, దాసరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం సావిత్రీబాయి పూలే వర్ధంతిని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్లెం కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు పాకాలపాటి రాజు, సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, నాయకులు పేరబోయిన పెంటయ్య, ఆరె పుష్ప, రఘు, ప్రశాంత్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే ఆశయసాధనకు కృషిచేయాలి

మోత్కూరు : సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద సావిత్రీబాయి పూలే వర్ధంతిని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు కలిమెల నర్సయ్య, సోముల రమేష్, మత్స్యగిరి, యాదగిరి, అమరేందర్, భిక్షపతి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో సీపీఐ కార్యాలయంలో సోమవారం సావిత్రీబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, బొమ్మారపు నాగమణి, వల్లకొండ మురళి, జయమ్మ, యాగ మౌనిక, రాంపల్లి వసంత పాల్గొన్నారు.

రైతుల గోడు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

ఆలేరురూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గోడు పట్టించుకోవడం లేదని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుండ్లగూడెం, శివలాల్‌తండా, శ్రీనివాస్‌పురం గ్రామాల్లో ఎండిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సాగునీరందక చేతికొచ్చిన పంట ఎండిపోతుందన్నారు. కాంగ్రెస్ వచ్చి కరువును తెచ్చిందని విమర్శించారు. కాళేశ్వరం నీరు వదిలితే పంటలు ఎండిపోయే పరిస్థితి ఉండేది కాదన్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో రైతులు గోసపడుతున్నారన్నారు. గ్రామాల్లో విద్యుత్ లో ఓల్టేజ్‌తో మోటర్లు, స్టాటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారన్నారు. కాళేశ్వరం నీరు వదిలి రైతుల పొలాల్లో పంటనీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేశం, ఏసీరెడ్డి మహేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఎం.మల్లేశం, రామ్‌నర్సయ్య, గ్యాదపాక నాగరాజు, శోభన్‌బాబు, కిష్టయ్య, రాములు, పంతం కృష్ణ, లింగయ్య, కృష్ణ పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం


స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అడ్డగూడూరు : మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా , అధికారులుగా వ్యవహరించి అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయలు నాగరాజు, పొన్నాల శేఖర్, చైర్మన్ కొమ్ము దేవేంద్రశీను, బాలరాజు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే


బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణగిరి నుంచి మోడల్‌స్కూల్, జగత్‌పల్లి నుంచి జంగంవారిగూడెం, అబ్దుల్లానగర్ నుంచి కప్రాయిపల్లి, వంకమామిడి నుంచి శేరిల్లా, దేశ్‌ముఖి నుంచి కోనుగుండు వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశా రు. హెచ్‌ఎండీఏ అధికారులతో కలిసి రూ. 9.70 కోట్ల నిధులతో చేపట్టనున్న పోచంపల్లి మినీట్యాంక్ బండ్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. శివారెడ్డిగూడెం వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను ప్రజలెవ్వరూ నమ్మవద్దన్నారు. పోచంపల్లిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్, జిల్లా నాయకుడు తడక వెంకటేశం, డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సా మ మోహన్‌రెడ్డి, అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు, ఆర్ అండ్ బీ అధికారులు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలి

మోత్కూరు : ఎమ్మెల్యే మందుల సామేల్‌పై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కంచర్ల యాదగిరిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. సోమవారం మోత్కూరులోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారాన్ని ఇష్టానుసారంగా అనుభవించిన బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై, నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, బద్దం నాగార్జున్‌రెడ్డి, మలిపెద్ది మల్లారెడ్డి, అవిలుమల్లు, పోచం జగన్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

భువనగిరిటౌన్ : అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అంగనవాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అన్నారు. సోమవారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ గంగాధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ నెల 17,18వ తేదీలలో జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బూరుగు స్వప్న, రమాకుమారి, మాధవి, సునీత, కవిత, సరిత, శోభ, రమణ ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో బొడ్రాయి ఉత్సవాల కర పత్రాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 14 నుంచి 16 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

గుండాల : ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం జరిగింది. వివరాల ప్రకారం.. మండలంలోని వస్తాకొండూర్ గ్రామానికి చెందిన సుంకరి మహేష్ గుండాల నుంచి వస్తాకొండూర్‌కు.. వంగాల గ్రామం నుంచి గుండాలకు వస్తున్న చిప్పలపల్లి శంకర్‌లు ద్విచక్రవాహనాలపై వస్తుండగా పాచిల్ల వద్ద ఒకరికొకకరు ఢీకొన్నారు. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

రామన్నపేట : రామన్నపేటలోని వివిధ ప్రాంతాల్లో సోమవారం సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 116 ప్లాస్టిక్ బస్తాల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు సివిల్‌సప్లై అధికారులు తెలిపారు. ఓ రైసుమిల్లులో నిల్వ ఉంచిన 8బస్తాలు, వేర్వేరు ఆటోల్లో ఆరు బస్తాలు, ఓఇంట్లో నిల్వ ఉంచిన 102బస్తాల బియ్యాన్ని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. సివిల్‌సప్లై డిప్యూటీ తహసీల్దార్ బి.బాలమణి పంచనామా నిర్వహించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టుబడిన బియ్యాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తనిఖీల్లో అధికా రులు బి.అంజయ్య, ఎస్.యాదయ్య పాల్గొన్నారు.

భోనగిరి గణేష్ మృతి తీరని లోటు

ఆలేరురూరల్ : డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భోనగిరి గణేష్ మృతి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో భోనగిరి గణేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎండీ ఇక్బాల్, మల్లేశం, వెంకటేష్ మధు, కృష్ణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

చౌటుప్పల్ : పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కైరకొండ అశోక్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో సోమవారం జరిగిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూగర్భజలాలు అడుగంటడంతో పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయన్నారు. గ్రామాల్లో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని ఉన్నందున వ్యవసాయ పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీటికి సంబంధించిన అన్ని ప్రాజెక్టులు, కాలువల నిర్మాణాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, లగ్గోని పాండు, దిండు భాస్కర్, పబ్బు వంశీ, చింతపల్లి వినయ్‌రెడ్డి, వికాస్, సన్నీ పలువురు నాయకులు పాల్గొన్నారు.

బీటీరోడ్లు వేయాలి

భువనగిరి : మండలంలోని పలు గ్రామాలకు బీటీ రోడ్లు వేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. మండలంలోని ముస్యాలపల్లి గ్రామంలో సోమవారం పోరు బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలన్నారు. ఈ నెల 29న తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. ఈ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కళ్లెం నరసయ్య, నాయకులు స్వామి, కుమార్, లక్ష్మయ్య, నాగరాజు, రామచంద్రం, వెంకటేష మల్లేషం పలువురు నాయ కులు తదితరులు పాల్గొన్నారు.